# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శనివారం, ఫిబ్రవరి 26, 2011

13 వ శా. స. VII సమావేశం, వాల్యూం -- I నంబరు -- 6

శక సంవత్సరం – 1932, ఫాల్గుణం – 7

## SATURDAY, THE 26th FEBRUARY, 2011

**13 L.A. VII SESSION, VOL—I No. - 6**

***7 - Phalgun, 1932 - S.E.***

#

శాసనసభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(7వ సమావేశం : ఆరవ రోజు)**

శనివారం, ఫిబ్రవరి **26, 2011**

సభ ఉ. గం. **9.00** లకు ప్రారంభమైనది

( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి
2. సభా కార్యక్రమం
3. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు
4. ప్రకటన
2011-2012 బడ్జెట్ డిమాండ్లపై కోత తీర్మానాల గురించి
5. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి(కొనసాగింపు)

---------

(సభ ఉ. **9.00** గం.లకు ప్రారంభమైనది)
( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR. DEPUTY SPEAKER: The weather is cooperating. I hope all the Members will also cooperate. I am in receipt of the adjournment motions.

1) Adjournment Motion given notice of by Sri L. Ramana garu and others regarding the need to release the funds allotted for waiver of loans of Handloom workers is disallowed.

2) Adjournment Motion given notice of by Sri Eatala Rajender garu and others regarding the need to adopt a Resolution for separate Telangana State immediately is disallowed.

3) Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others regarding the agitation against establishing Thermal Power Station in Vaddithandra in Srikakulam district is disallowed.

4) Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding the lathi charge on the public agitating against establishing of Thermal Power Station in Kakarapally in Srikakulam district is disallowed.

5) Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the need to discuss about the agitation being carried out by all sections of people in Telangana area for separate State is disallowed.

( కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు శాసన సభ్యులు తమ స్థానాల నుండి ముందుకు వచ్చి '' జై తెలంగాణా'' అని, '' సోనియా గాంధి అభీష్టం మేరకు వెంటనే పార్లమెంట్‌లో బిల్లును పెట్టాలి '' అని ప్లకార్డులు చూపిస్తూ నినాదాలుచేయసాగారు )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః అందరూ మీ మీ సీట్లలో కూర్చోండి.

( ఈ సందర్భంగా గౌరవ టిఆర్ఎస్., శాసన సభ్యులు కొందరు పోడియం వద్దకు చేరుకొని ప్లకార్డులు చూపిస్తూ జై తెలంగాణాఅంటూ, తెలంగాణా బిల్లుని ప్రవేశపెట్టాలనీ, తెలంగాణా తీర్మానం ప్రవేశపెట్టాలని నినాదాలు చేయసాగారు )

MR. DEPUTY SPEAKER: Before you came, I have mentioned that the weather is cooperating so I think all of you should also cooperate.

శ్రీ డి. శ్రీధర్‌బాబు (శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి)ః అధ్యక్షా, చాలా రోజుల నుండి సభలో వేసిన ప్రశ్నలకు జవాబు వచ్చే ఆశతో శాసన సభ్యులు, ప్రజలు ఎదురుచూస్తున్నారు. సభ సజావుగా జరగాలనే దృఢ సంకల్పంతో నేను గౌరవ సభ్యులను కోరేదేమంటే పార్లమెంట్ కూడా సజావుగా జరుగుతోంది.

( పోడియం వద్ద ఉన్న టిఆర్ఎస్ శాసన సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

పార్లమెంట్ కూడా పూర్తిగా ఈ సమస్య మీద పూర్తి స్థాయిలో.....

( అంతరాయం )

రాష్ట్రానికి ప్రజలకు సంబంధించిన సమస్యలను చర్చించుకోవడానికి అన్ని పార్టీలకు ఉన్న అవకాశం ఇది. మరొకసారి తమ ద్వారా కోరేదేమంటే.........

( అంతరాయం )

గౌరవ సిపిఐ.,సిపిఎం, తెలుగుదేశం, టిఆర్ఎస్., మొదలైన పార్టీలవారు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు.

( అంతరాయం )

ప్రజా సమస్యలపై చర్చించుకుందాము. మాట్లాడుకుందాము. ప్రభుత్వం నుండి సమాధానం రావాలని ఉన్నప్పుడు....

( అంతరాయం )

దయచేసి గౌరవ సభ్యులను తమ ద్వారా కోరేదేమంటే సభను సజావుగా నడుపుకునేందుకు అందరూ సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్)ః అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం ఇప్పించండి....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః దయచేసి అందరూ మీ మీ సీట్లలో కూర్చోండి.

( అంతరాయం )

ఇది ఏమిటి? What can I do Rajender garu? నా వంతు ప్రయత్నం నేను చేస్తున్నాను. నేను మైక్ ఇవ్వలేను. I cannot give you the mike. Please do not display any exhibits in the House. All the Hon'ble Members should be aware of the Rules.

శ్రీ ఈటెల రాజేందర్ ః అక్కడ వారికి మైక్ ఇచ్చారు. మాకు ఇవ్వరా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః సభ సజావుగా జరగడం కోసం లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గారు సభ్యులందరికీ అపీల్ చేసారు. కావున వారికి నేను మైక్ ఇచ్చాను. మీకు ఇవ్వలేను. I cannot give you the mike. Rajender garu, please ask your Members to go back to their seats. Please go back to your seats.

( అంతరాయం )

మీరు మీ మీ స్థానాలలోకి వెళ్లి కూర్చోండి. సభను జరుపుకుందాము. అనేక సమస్యల మీద చర్చించుకోవచ్చు.

( పోడియంవద్ద ఉన్న టిఆర్ఎస్ సభ్యుల నుండి జై తెలంగాణా అంటూ నినాదాలు )

ఉ.9.10

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ప్రతి రోజూ ప్రశ్నోత్తరాల సమయం వృధా అవుతోంది. సభా సమయం వృధా అవుతోంది. I am appealing to all the Members to go back to their seats. Let us run the House. I am talking on behalf of all the Members of the House.

The House is adjourned for half-an-hour.

(The House then adjourned at 9.11 am for half-an-hour)

ఉ.10.50

(After break, the House re-assembled at 10.55 a.m. with the Hon'ble Deputy Speaker in the Chair.)

## సభాకార్యక్రమం

( సభ ప్రారంభం కాగానే టిఆర్‌యస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి ... జై తెలంగాణా, జై జై తెలంగాణా అంటూ పెద్దపెట్టున నినాదాలు చేస్తూ – పార్టీలన్నీ తెలంగాణా ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి, ప్రజలు బలిదానం చేస్తున్నారు, ప్రభుత్వమా నీకు చలనం లేదా, తెలంగాణా ఏర్పాటు కొరకు శాసనసభలో వెంటనే తీర్మానం చేయాలి ... అని రాసివున్న ప్లకార్డులను ప్రదర్శించారు. )

MR.DEPUTY SPEAKER: All the questions are postponed and all the Papers included in today's agenda are deemed to have been laid. I have an announcement to make.

## సభాసమక్షంలో ఉంచిన పత్రాలు

1. A copy of the 47th Annual Administration Report of the Andhra Pradesh State Road Transport Corporation for the year 2006-2007, as required under Section 33(4) of the Road Transport Corporation Act, 1950.

2. A copy in each of the Annual Accounts and the Audit Report thereon of the Andhra Pradesh State Road Transport Corporation for the years 2007-2008 and 2008-2009, as required under Section 33(4) of the Road Transport Corporation Act, 1950.

## ప్రకటన

## 2011-2012 బడ్జెట్ డిమాండ్లపై కోత తీర్మానాల గురించి

"I am to announce to the House that Cut Motions on the Demands for Grants for Budget 2011-2012 will be received upto 5.00 p.m. on 1st March, 2011". This is especially for Kishan Reddy Garu.

(ఈ దశలో ... తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేస్తూ ... కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలి, రాష్ట్రంలోని అనిశ్చితిని తొలగించండి, ప్రజలను రక్షించండని రాసి వున్న ప్లకార్డులను ప్రదర్శించారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: అందరి సహకారం కోరుతూ సభను సవ్యంగా నడపడానికి నేను విశ్వప్రయత్నం చేస్తున్నాను. సభ జరగాలని మనమందరమూ కోరుకుందాం . సభ జరగడానికి గౌరవ సభ్యులందరూ ప్రయత్నం చేయాలి. సభా గౌరవాన్ని కాపాడండి. This is becoming a war of placards. Every one is having a different kind of placard. I once again appeal to all the Floor Leaders, Please request your Members to go back to their seats and help in

running the House. Please do not display any exhibits in the House. దయచేసి సభా సమయాన్ని ఉపయోగించుకోండి. ప్రజలు ఎదురుచూస్తున్నారు శాసనసభలో చర్చల గురించి. మనందరినీ ఇక్కడికి పంపించింది చర్చించడం కోసం, సభను వాయిదా వేయడం కోసం కాదు. P lease go back to your seats.

(ఈ సందర్భంగా సిపిఐ పార్టీ సభ్యులు కూడా తమతమ సీట్లలో నిల్చొని .... తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుపై అసెంబ్లీలో తీర్మానం చేయాలి అని రాసి వున్న ప్లకార్డులను ప్రదర్శించారు. )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఈ సభలో చాలామంది పెద్దలు వున్నారు, దయచేసి ఆలోచించండి, ఈ రకంగానా సభను నడుపుకోవలసింది?

(పోడియం వద్ద వున్న తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు .... జై తెలంగాణా, జై జై తెలంగాణా, ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి .. అంటూ పదేపదే నినాదాలు చేశారు. )

MR.DEPUTY SPEAKER: I am once again appealing to all the Floor Leaders to please request your Members to go back to their seats. Please go back to your seats.

The House is adjourned for half-an-hour.

**(The House then adjourned for half-an-hour at 10-57 a.m.)**

మ.12.00

(The House re-assembled at 12-05 pm with the Hon'ble Deputy Speaker in the Chair)

## సభాకార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

MR. DEPUTY SPEAKER: Today's Agenda obviously is general discussion on the Budget. I hope all of you will cooperate.

(టి.ఆర్.ఎస్. సభ్యులు పోడియం వద్దకు వచ్చి తెలంగాణాపై అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలి, జై తెలంగాణా, జై జై తెలంగాణా అని నినాదాలు చేయ సాగారు.)

శ్రీ జి. కిషన్‌రెడ్డి(అంబర్‌పేట)ః అధ్యక్షా, మంత్రులు ముగ్గురే ఉన్నారు.

డా.ఎస్. శైలజానాథ్(సింగనమల)ః కూర్చోవయ్యా...........

శ్రీ జి. కిషన్ రెడ్డిః మీరు ప్రభుత్వంలో ఉన్నారు. శాసన సభ అంటే ఎంత గౌరవం ఉందో వినండి.

(టి.ఆర్.ఎస్. సభ్యులు పోడియం వద్ద నిలబడి తెలంగాణా కాంగ్రెస్ ఎమ్ఎల్ఏల్లారా స్పందించండి అంటూ నినాదాలు చేయ సాగారు.)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క(మధిర)ః అధ్యక్షా, గత కొద్ది రోజుల నుండి ఈ తెలంగాణా అంశం మీద జరిగే పరిస్థితి సభలో మనం చూస్తున్నాము. కనీసం నన్ను మాట్లాడనిస్తే అప్పుడు ఏమి చేయాలనేది ఒక కంక్లూజన్‌కు రావచ్చు. నేను కూడా సభకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను.

(టి.ఆర్.ఎస్. సభ్యులు పోడియం వద్ద నిలబడి తెలంగాణాపై అసెంబ్లీలో వెంటనే తీర్మానం ప్రవేశపెట్టాలి, జై తెలంగాణా, జై జై తెలంగాణా అని నినాదాలు చేయ సాగారు.)

శ్రీ జి. కిషన్ రెడ్డిః తీర్మానం పెట్టమనండి సర్ అయిపోతుంది కదా.

శ్రీ మల్లు భట్టి విక్రమార్కః గత కొద్ది రోజుల నుండి రాష్ట్ర ప్రజానీకానికి సంబంధించిన అనేక సమస్యల మీద చర్చించడానికి సభకు వస్తున్నాము. అలాగని తెలంగాణా అంశం కూడా చర్చకు అవసరమైన అంశంగా నేను భావిస్తున్నాను. కనీసం చర్చలో పాల్గొంటే తెలంగాణా మీద మన అభిప్రాయాలు అన్నీ తెలపడానికి అవ కాశం ఉంటుంది. ప్రతి సభ్యునికి సభలో మాట్లాడడానికి అవకాశం ఉంది. దయచేసి తప్పనిసరిగా చర్చలో పాల్గొనే విధంగా సహకరిస్తే ఈ సభలో ఉన్న మిగతా సభ్యులకు కూడా మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. మీ పది మంది మాట్లాడే అంశాల మీద, మిగతా సభ్యులు కూడా మాట్లాడడానికి అవకాశం దొరుకుతుంది. కాబట్టి కూర్చుని సభ నడవడానికి అందరూ సహకరించవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అలా చేయకపో

వడం వల్ల మీరనుకునే అంశం మరుగున పడడం తప్ప చర్చకు వచ్చే అవకాశం రావడం లేదు. సభలోని మిగతా సభ్యులకు వాళ్ల వాళ్ల హక్కులున్నాయి. వారి సమస్యలు సభ దృష్టికి తీసుకురావడానికి ఎన్నికలలో గెలిచి ఇక్కడకు వచ్చారు. సభ్యులు చర్చలో పాల్గొని, ఆ చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం చూడాలనే ఆలోచనతో శాసన సభకు పోటీ చేసి ఇక్కడకు వచ్చారు. మనం ఇక్కడకు కేవలం సభను అడ్డుకోవడం కోసం రాలేదు. సభలో చర్చించి దాని పరిష్కార మార్గం చూపించడానికి వచ్చాము కాబట్టి చర్చించండి. అలాగే, ఏ ఉద్దేశ్యంతో గెలిచి వచ్చారో, ఆ ఉద్దేశ్యాన్ని నెరవేర్చకుండా కేవలం సభను అడ్డుకోవడం వల్ల సాధిద్దామని అనుకుంటే అది ప్రజాస్వామ్యబద్ధంగా జరగ వలసిన ప్రక్రియకు మనమే అడ్డం కలిగించిన వాళ్లం అవుతాము.

మ.12.10

( స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టిన టీఆర్ఎస్ పార్టీ సభ్యులు "ప్రసంగాలు వద్దు.. తెలంగాణా ముద్దు.. జై తెలంగాణా .. జై జై తెలంగాణా.." అని గట్టిగా నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

శ్రీ మల్లు భట్టివిక్రమార్క: దయచేసి నేను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సభ సజావుగా జరగడం కోసం మీరు సహకరించండి, తద్వారా అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపించండి. చర్చ జరగకపోతే దానివల్ల ఉపయోగంలేదని నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. సభలో వున్నటువంటి మిగతా రాజకీయపార్టీలైన బీజేపీ, సీపీఎం, సీపీఐ, టీడీపీ, టీఆర్ఎస్ పార్టీలవారందరికీ ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. మనం గనుక చర్చించకుండా సభను సజావుగా నడవనీయకుండా ఇదే విధంగా అడ్డుకునే కార్యక్రమం చేస్తే రాష్ట్ర ప్రజానీకం మనల్ని క్షమించరు. మనం ప్రతి నిమిషానికీ కొన్ని లక్షల రూపాయలు ఖర్చుబెట్టి ఈ సభను నడుపుతున్నాము. వాళ్ల సమస్యలు చర్చించకుండా, ఏదో ఇక్కడికి వచ్చి పోదామనే పరిస్థితి వస్తుంది. దయచేసి, బాధ్యత గలిగిన అన్ని రాజకీయ పార్టీలకు, అందరికీ చెబుతున్నాము. బయటేమో మీరు సమస్యల గురించి మాట్లాడతారు, మళ్లా సభలో సమస్యల గురించి చర్చిద్దామంటే దాన్ని అడ్డుకోవడం కోసం ప్రయత్నం చేస్తున్నారే తప్ప ఆ సమస్యల కోసం మరో పరిష్కార మార్గంగా వున్నటువంటి ఈ సభను ఉపయోగించుకోవడం కోసం ఎవరూ ప్రయత్నం చేయడం లేదు. దీన్ని ఉపయోగించుకోకపోవడమనేది మనం చేసిన అతిపెద్ద నేరంగా కూడా భవిష్యత్తులో పరిగణించాల్సిన పరిస్థితి ఉత్పన్నమౌతుంది. దయచేసి, సభా గౌరవం దెబ్బతీయొద్దు, సభ్యుల హక్కులను కాలరాయొద్దు. దయచేసి సమస్యల మీద చర్చిద్దాం, దయచేసి సహకరించండి. ఈ సభను ప్రజల అవసరాలకోసం ఉపయోగపడేటటువంటి సభగా నిలుపుదామని మీ ద్వారా సభలో వున్న సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: We all have responsibility towards the people of the State. This House should be used as a forum for debating. ప్రజాస్వామ్యంలో చర్చలకు ఇదొక చక్కని వేదికగా ఈ సభను మనం వినియోగించుకోవాలి. All of you should come forward.

(ఈ దశలో టీఆర్ఎస్ పార్టీ సభ్యులు తిరిగి జై తెలంగాణా.. జై జై తెలంగాణా .. అంటూ గట్టిగా నినాదాలు చేయసాగారు)

It is very depressing to come every day and not being able to function.

(తిరిగి టీఆర్ఎస్ పార్టీ సభ్యులు "తెలంగాణాపై అసెంబ్లీలో తీర్మానం వెంటనే ప్రవేశపెట్టాలి" అంటూ పదేపదే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

ఔనండీ.. ఇన్ని రోజుల నుండి మీరు మీ నిరసనను సభలో తెలుపుకున్నారు. కాబట్టి, సభ జరిగేందుకు అందరూ సహకరించండి. నిరసన తెలుపుకోవడానికి మీకు సందర్భాలు, అవకాశాలు ఖచ్చితంగా వుంటాయి, ఆ అవకాశాన్ని మీరు ఉపయోగించుకోండి.

(అప్పటికే స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టిన టీఆర్ఎస్ పార్టీ సభ్యులు "ప్రసంగాలు వద్దు.. తెలంగాణా ముద్దు.. జై తెలంగాణా .. జై జై తెలంగాణా.." అని గట్టిగా నినాదాలు చేస్తూ సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు)

MR.DEPUTY SPEAKER: The House is adjourned to meet again on Monday i.e., on 28.02.2011 at 9 a.m.

(The House then adjourned at 12.12 pm to meet again on Monday i.e., 28.02.2011 at 9 a.m.)